ప్రపంచ స్థాయి విద్యాసంస్థగా ఐఐఎం

- రెండో స్నాతకోత్సవంలో సీఎం చంద్రబాబు
- 43 మందికి పట్టాలు అందజేత
- ముగ్గురికి బంగారు పతకాలు ప్రదానం
- బెస్ట్ ఆల్ రౌండర్‌గా గౌరవ్ పోశ్వాల్

పట్టాలు అందుకునేందుకు స్నాతకోత్సవానికి తరలివచ్చిన ఎండీపీ పట్టభద్రులు

సాక్షి, విశాఖపట్నం: ప్రపంచస్థాయి విద్యాసంస్థ గా విశాఖ ఐఐఎంను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తు న్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల ్లడించారు. తొలి బ్యాచ్‌లో ఉత్తీర్ణులైన వారంద రికీ మూడు నాలుగు ప్లేస్‌మెంట్స్ లభించాయని, రెండో బ్యాచ్‌లో అందరికీ ప్లేస్‌మెంట్స్ లభిస్తా యన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బెంగళూరు ఐఐఎం నిర్దేశకత్వంలో దేశంలోనే పేరొందిన 11 ఐఐఎంల నుంచి నిష్ణాతులు ఇక్కడ బోధిం చడం వలనే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. ఐటీ అందరికీ ఒక ప్లాట్ ఫాం కావాలన్నారు. విద్యా, సాంకేతిక, లాజిస్టిక్ హబ్‌గా ఏపీ కొత్త రూపును సంతరించుకుపోతుందన్నారు. ఐఐఎం బోర్డు ఆఫ్ గవర్నింగ్ బాడీ చైర్మన్ హరి ఎస్ భార్గియా మాట్లాడుతూ ఐఐఎం చట్టం 2017 నుంచి అమ లులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం మేనేజ్‌మెంట్ టీచింగ్‌లో గ్లోబల్ స్టాండర్డ్స్‌ను పాటించాలన్నారు. ఉత్తమ ఫ్యాకల్టీ, పాలసీ సపోర్ట్, పాజిటివ్ ఎకో సిస్టమ్ వలన విశాఖ ఐఐఎం భారత్‌లోనే వరల్డ్ క్లాస్ క్యాంపస్‌గా మారనుందన్నారు. 19 రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ అత్యుత్తమ ప్రతిభను కనబరు స్తున్నారన్నారు. ఐఐఎం డైరెక్టర్ ప్రా ఫెసర్ చంద్రశేఖర్ స్వాగతోపన్యాసం చేశారు. ఐఐఎం కోసం ఆనందపురం మండలం గంభీరం వద్ద 241.55 ఎక రాల స్థలంలో రూ.1,200 కోట్లతో శాశ్వత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో ఐఐఎంకు సొంత క్యాంపస్ సమకూరనుందన్నా రు. మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన ప్రకాశ్ దవే, ప్రవీణ్ మను నూరులతో పాటు ఆల్ రౌండర్‌గా నిలిచిన గౌరవ్ పోశ్వాల్‌కు బంగారు పతకాలను బహూ కరించారు. ఎండీపీ పూర్తి చేసిన 43 మందికి సీఎం, ఐఐఎం చైర్మన్ భార్గవీయలు పట్టాలు ప్రదానం చేశారు. మంత్రి గంటా శ్రీనివాస రావు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మె ల్సీ మూర్తి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీసీ జి.సృ జన, ఐఐఎం ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

కెనరా బ్యాం
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సెక్యూరిటైజేషన్ చట్టం సెం.5
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని
ఇ-వేలం తేది మరియు సమయం: 18.04.2018